


www.jananinadam.com

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక




సంపుటి: 1 సంచిక: 279 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | ఆది వారం 11-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



భారత్-పాక్‌ల మధ్య

## సయోధ్య కుదురుస్తాం

### పెద్దన్న పాత్ర కోసం చైనా తహతహ

న్యూఢిల్లీ,మే10 : భారత్- పాకిస్థాన్ ల మధ్య సమస్యకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈమేరకు పేర్కొనడం గమనార్హం. ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్- పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితుల ను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాల తో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అని బీజింగ్ పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాల లక్ష్యంగా దాడులు చేసింది. దీంతో భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.




జనావాసాలతపై దాడులతో

## రెచ్చగొడుతున్న పాక్

- ఢిల్లీ లక్ష్యంగా పాక్ క్షిపణి ప్రయోగం
- హతాఫ్-2 మిస్సైల్‌ను అడ్డుకున్న భారత్
- హర్యానాలోని సిర్సా వద్ద కూల్చివేత
- శ్రీనగర్ ఎయిర్‌పోర్టుపైనా దాడికి యత్నం

న్యూఢిల్లీ,మే10 : ఒక పక్క భారత దళాల ధాటికి విలవిలలాడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ తన వక్ర బుద్ధి చూపిస్తూనే ఉంది. భారత్ పై మిస్సైళ్లతో దాడికి పాల్పడుతూ రెచ్చగొడుతోంది. జనావాసాలు లక్ష్యంగా దాడులకు పాల్పడుతూ రెచ్చొట్టే చర్యలకు దిగుతోంది. ఢిల్లీ, శ్రీనగర్‌తో పాటు, సరిహ ద్దు వెంబగి గ్రామాలపై దాడుల కు తెగబడుతోంది. ఢిల్లీపై దాడి చేయడమే లక్ష్యంగా చేసిన దాడి ని భారత్ సైన్యం ధీటుగా తిప్పి కొట్టింది. పాకిస్థాన్ డ్రోన్లను మన సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నా.. మళ్ళీ క్షిపణు లు ప్రయోగిస్తోంది. తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్.. శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా 2 క్షిపణిని భారతదళాలు కూల్చే సాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫతా 2 క్షిపణి ఉపరితలం నుండి ఉపరితలానికి 400 కిలోమీటర్ల రేంజ్ తో ఉం టుందని తెలుస్తుంది.

2వ పేజీలో...



భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు..

తాజ్ మహల్ వద్ద

## హై అలర్ట్..!

ఢిల్లీ,: భారత్-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా కేంద్రం హైఅలెర్ట్ విధించింది. కీలక ప్రాంతాల్లో హైక్యూరిటీని పెంచింది. ఈ క్రమంలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఆగ్రాలోనూ నిఘాను పెంచారు. సైనిక ప్రాంతాల చుట్టూ కూడా భద్రతను పెంచారు.

2వ పేజీలో...



## ఇక దబిడి దిబిడే..

ఏ ఉగ్రదాడి జరిగినా యుద్ధంగానే

## పరిగణిస్తాం..!

2వ



2వ పేజీలో...

పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం

## చెబుతున్న మోడీ

రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు
బహీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు



ఆపరేషన్ కగార్‌కు

## సిందూర్ ఎఫెక్ట్

తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత
కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు

ములుగు,మే10 : ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుం ది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళు_న్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి.



## జోరుగా బెల్ట్ దందా

- వీధివీధినా బెల్ట్ షాపులు..
- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

తిమ్మాపూర్: గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఎప్పుడో ఎలక్షన్లప్పుడో, కొన్ని సందర్భాల్లో నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్న పోలీస్, ఎక్సైజ్ శాఖలు తర్వాత వారికి సహకరించినంత పని చేస్తున్నారు.



2వ పేజీలో...



## పాక్‌కు దెబ్బమీద దెబ్బ

### రహిమ్యార్ ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేసిన భారత్
### స్వతంత్ర దేశంగా ప్రకటించకన్న బలూచీ
### వరుస దెబ్బలకు తోడు ఆర్థికంగా కుదేలు

న్యూఢిల్లీ,మే10 :యుద్ధం వల్ల పాకిస్తాన్‌కు తేరుకోలేని దెబ్బ తగులుతోంది. పాక్ ఆర్థికంగా కోలుకోవడానికి ఇంకో వందఏళ్లు పడుతుందని అంటున్నారు. అసలుకే ఆర్థికంగా చితికి పోయిన పాక్ ఈ యుద్ధంతో భారీగా నష్టపోయింది. ఇంకా నష్టపోతుంది కూడా. భారత్ ఎంతో తెలివిగా పాకిస్తాన్ ఆర్థిక మూలాలను దెబ్బ తీస్తోంది. ఏయిర్‌బేస్‌లను టార్గెట్ చేసి ధ్వంసం చేస్తోంది. తాజాగా, దాదాపు 60 ఏళ్ల చరిత్ర కలిగిన రహిమ్యార్ ఏయిర్‌బేస్‌ను భారత్ ధ్వంసం చేసింది. ఈ ఏయిర్‌బేస్ రాజస్తాన్ సరిహద్దు ప్రాంతానికి అతి దగ్గరలో ఉంది. మిలటరీ కార్యకలాపాలతో పాటు సివిల్ ఏవియేషన్‌కు కూడా పాక్ దీన్ని వాడుతోంది. చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ఏయిర్‌బేస్, ఇంటర్‌నేషనల్ ఏయిర్‌పోర్టును భారత్ ధ్వంసం చేసింది. భారత్‌పై దాడి చేసి నష్టాన్నికలిగించామని అబద్దాలు ప్రచారం చేసుకుంటున్న పాక్, తమ దేవంలో జరుగుతున్న నష్టాన్ని కప్పిపు÷-చుకుంటోంది. మరోవైపు స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికే పలువురు ఎంపిలు ప్రధాని షెహబాజ్‌ను తిట్టిపోస్తున్నారు. మరోవైపు బలూచీ ఆందోళనలు, దాడులు పాక్‌ను ఊపిరిపీల్చుకోకుండా చేస్తున్నాకు. భారత్‌తో యుద్ధానికి దిగిన పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ పక్కలో బల్లెంలా మారింది. బలూచిస్థాన్‌ను స్వతంత్ర్య దేశంగా ప్రకటించుకునే దిశగా బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ' (బీఎల్‌ఏ), ఇతర వేర్పాటువాద గ్రూప్‌లు అడుగులు వేస్తున్నాయి. తాము స్వాతంత్ర్యం పొందామని బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. బలూచిస్థాన్‌లో వరుస దాడులతో పాక్ సైన్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. భారత్‌పై మిస్సైళ్లు, డ్రోన్లతో దాడి చేసేందుకు పాక్ సైన్యం ప్రణాళికలు రచిస్తుంటే..

2వ పేజీలో...

# జోరుగా బెల్ట్ దందా



ప్రోత్సహిస్తున్న వైన్సు నిర్వహకులు: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో అల్గునూర్, నుస్తులాపూర్, కొత్తపల్లి, తిమ్మాపూర్లో ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిన అధికారికంగా ఉన్న వైన్సులున్నాయి. వీటి ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరాఫరా చేయాలి. అయితే వైన్సులకు వెళ్లలేనివారు, రాత్రి వైన్సులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు బెల్టాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్సు నిర్వహకులు కొండంత అండగా ఉంటున్నా రు. మీ దగ్గరికి ఎవరూరారు.. మేముచూసుకుంటాంఅని భరోసానిస్తు న్నారు. అందుకుగానూ ఒక్కో బీరుపై రూ.10, మద్యం బాటిల్‌పై రూ.10నుంచి 30వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాప్‌నిర్వహకులు విని యోగదారుల నుంచి ఒక్కో సీసాపై రూ.30–50 వసూలు చేస్తున్నారు. వైన్సుల్లో స్పెషల్ కౌంటర్..: ఈ బెల్ట్ షాపుల నిర్వహకులకు మద్యం అమ్మేందుకు వైన్సుల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. సాధర ణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్‌తో పాటు పక్కనే ప్రత్యేక షెట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమిత స్థాయిలోనే మద్యం అమ్మాలి. కానీ బెల్ట్ నిర్వహకుల నుంచి అక్రమంగా వసూళు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్లు ఇచ్చేస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పెద్ద గ్రామాల్లో గ్రామానికి పదిపైనే ఉండగా.. చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయి.కిరాణ కొట్టులే.. బెల్ట్ షాపులు..: ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయంభయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా

మొదటిపేజీ తరువాయి...

కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణాషాపుల్లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

తరుచూ గొడవలు..: వైన్సులు రాత్రి 10 గంటలకు మూసివేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. ఇటీవల అల్గునూర్‌లో బెల్టా పుల నిర్వహకులు అర్ధరాత్రి గొడవ పెట్టుకుని ఓ వర్గం మరో వర్గం ఇంటి పైకి వెళ్లి భీభత్సం సృష్టించి పోలీసులకే చుక్కలు చూపించారు. ఇరు వర్గాలపై ఎల్ఎండీ ఎస్ఐ వివేక్ సీరియస్ అయి కేసు నమోదు చేశారు. అయినా మళ్లీ రహస్యంగా అర్ధరాత్రి అమ్మకాలు జరుపుతు న్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ బెల్టాపులను నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.అర్ధరాత్రి 100కు ఫోన్లు..: గ్రామాల్లో నిత్యం ఎక్కడోచోట తాగుబోతులు గొడవలు సృష్టిస్తున్నారు. మళ్లీ వారే డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేస్తున్నారు. అలాగే బెల్ట్ షాపుల్లో ఉద్దెర ఇవ్వకపోయినా డయల్ 100కు కాల్స్ చేసి పోలీసులను తిప్పలు పెడుతున్నారు. ఏదైనా సంఘటన జరిగిందని బ్లూకోల్ట్స్ పోలీసులు గ్రామాలకు చేరుకునే సరికి అక్కడి నుండి వెళ్లిపోతున్నారు.కేసులు నమోదు చేస్తాం..: తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోని తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం, చిగురుమామిడి మండలాల్లో నిత్యం మా సిబ్బంది సోదాలు నిర్వహిస్తున్నారని తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ బాబా చెప్పారు. ఇటీవలే అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిపై 4 కేసులు సైతం నమోదు చేశాం. అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటాం. తమ ఎస్ఐలు రోజుకో మండలానికి వెళ్లి తనిఖీలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

# పాక్‌కు దెబ్బమీద దెబ్బ

మొదటిపేజీ తరువాయి...

బలూచిస్థాన్‌లో కీలక ప్రాంతాలపై బీఎల్ఏ పట్టు- సాధిస్తున్నది. బాంబుదాడులు, బుల్లెట్లతో విరుచుకుపడుతూ అక్కడ గస్తీ కాస్తున్న పాక్ సైన్యానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మొత్తంగా ఇటు- తూర్పు ప్రాంతమైన భారత్ నుంచి, అటు- పశ్చిమ ప్రాంతమైన బలూచిస్థాన్ నుంచి జరుగుతున్న దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. ప్రస్తుతం పాకిస్థాన్ సైనిక సంపత్తి, ఆర్థిక పరిస్థితి, అంతర్జాతీయ సంబంధాలు వంటి అంశాలను బేరీజు వేస్తే.. అతి త్వరలో పాకిస్థాన్ రెండు ముక్కలు కావొచ్చని, బలూచిస్థాన్ ప్రత్యేక దేశంగా అవతరించే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటున్నారు. బలూచిస్థాన్‌లో బీఎల్ఏ, రెబల్స్ గ్రూప్స్ కలిసి కొంత కాలంగా పాక్ సైన్యంపై, ప్రభుత్వ ఆస్తులపై వరుసగా దాడులు చేస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బలూచిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో బీఎల్ఏ, రెబల్స్ దాడులు చేసినట్టు- అక్కడి మీడియా సంస్థలు తెలిపాయి. బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గురువారం నాలుగు చోట్ల దాడులు జరిగినట్టు- స్థానిక రేడియో జుంబేష్ ఇంగ్లిష్ తెలిపింది. క్వెట్టా వ్యాప్తంగా పేలుళ్లు, తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించినట్టు- వెల్లడించింది. మేం క్వెట్టాతోపాటు- బలూచిస్థాన్ వ్యాప్తంగా అనేక సైనిక పోస్టులపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్నాం అని బీఎల్ఏ తెలిపింది. కెచ్, మస్టంగ్, కచి ప్రాంతాల్లో పాక్ సైన్యంపై ఆరు దాడులు చేసినట్టు- వెల్లడించింది. దాడులకు సంబంధించిన వీడియోలను వేర్పాటు-వాదులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బీఎల్ఏ అధికార ప్రతినిధి జియాంద్ బలూచ్ తెలిపిన వివరాల మేరకు బలూచిస్థాన్‌కు చెందిన ఓ జర్నలిస్ట్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. దీని ప్రకారం.. బలూచిస్థాన్‌కు కెచ్ జిల్లాలోని దస్తక్ ప్రాంతంలో బీఎల్ఏ రిమోట్ కంట్రోల్ ఐఈడీని పేల్చడంతో బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్‌కు చెందిన ఒక సైనికుడు అక్కడికక్కడే మరణించాడు. అదే జిల్లాలోని కెట్గాన్ ప్రాంతంలో పాకిస్థాన్ ఔట్‌పోస్ట్‌పై దాడిచేసి పలువురు సైనికులను హతమార్చారు. జమురాన్ షా డ్యామ్ ప్రాంతంలో ఐఈడీతో పాక్ ఆర్మీ వాహనాలను ధ్వంసం చేశారు. 'బలూచ్ వీరులు ఇప్పుడు నేరుగా పాక్ సైన్యంతో వీధుల్లో పోరాడుతున్నారు. ప్రజలు మాకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. మాకు వైమానిక దళ మద్ధతు అవసరం' అని వేర్పాటు-వాదులు ఒక ప్రకటనలో వెల్లడించారు. బలూచిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానికులు, వేర్పాటు- వా దులు పాకిస్థాన్ జెండాలను తొలగించి బలూచిస్థాన్ జెండాలను ఎగురవేశారు. ఈ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బలూచిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించాలని వేర్పాటు-వాదులు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత ఏర్పాట్లకు, అధికారిక పత్రాల తయారీ, పౌరులకు గుర్తింపు కార్డుల జారీకి ఆర్థిక సాయం చేయాలని విన్నవించారు. ఐక్యరాజ్యసమితి శాంతి దళాన్ని తమ ప్రాంతానికి పంపాలని, పాకిస్థాన్ సైన్యం ఆయుధాలను ఇక్కడే వదిలేసి వైదొలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. బలూచిస్థాన్‌లో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసి, క్యాబినెట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. త్వరలోనే దేశ అవతరణ వేడుకలు నిర్వహిస్తామని, దీనికి మిత్ర దేశాలను ఆహ్వానిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వంలో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బలూచిస్థాన్ ప్రజలు పాక్ జెండాలను తొలగించి, సొంత జెండాలను ఎగురవేయడం మొదలు పెట్టారు. ప్రపంచ దేశాలు పాకిస్థాన్‌లోని తమ దౌత్య కార్యాలయాలను బలూచిస్థాన్‌కు తరలించాల్సిన సమయం వచ్చింది. పాకిస్థాన్‌కు వీడ్కోలు.. బలూచిస్థాన్‌కు స్వాగతం' అని బలూచ్ రచయిత మిర్ యార్ బలూచ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.


# ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

మొదటిపేజీ తరువాయి...

ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్-పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు ఆగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.

అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు- చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్ల ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం



హైదరాబాద్: భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దీంతో ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లు, ప్రముఖ ఆలయాలు, పర్యాటక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. 10 కిలోమీటర్ల పరిధిలో రిమోట్ కంట్రోల్ డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్డ్ మైక్రోలైట్ ఎయిర్ క్రాఫ్ట్‌ల వినియోగంపై ఆంక్షలు అమల్లో ఉంటాయని చెప్పారు. ఈ నిబంధలు శనివారం నుంచి జూన్ 9 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.

# దేశప్రజలందరు ఐక్యంగా ఉండి జాతీయతను చాటాలి

### - ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్ మే 10: దేశప్రజలందరు ఐక్యంగా ఉండి జాతీయతను చాటాలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ పట్టణం లోని మార్కెట్ రోడ్డు లోగల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం భారత సైనికులకు మద్దతుగా కరీంనగర్ గోవిందపతి సేవా సంస్థ, సేవమార్గ సంస్థ, నగర కిట్టి మహిళా సంఘాల ఆధ్వర్యం లో ఆలయ ఆవరణలో వినూత్నంగా సింధూరంతో కూడిన చేతి ముద్రలను తెల్లటి వస్త్రంపై ఉంచి భారత ప్రభుత్వానికి పంపించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై తన మద్దతు తెలిపారు. అనంతరం నగరవీధుల గుండా జాతీయ జెండాలను చేత భూని ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై , జై జవాన్, అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ దాయాదీ దేశానికి వనుకు పుట్టేలా కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి గర్వకారణం అన్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీలకు అతీతంగా అందరు ఒక్కటై కేంద్ర ప్రభుత్వానికి, భారత ఆర్మీ కి మద్దతు ఇవ్వాలని కోరారు. యుద్ధంలో వీరమరణం పొందిన తెలుగు బిడ్డ మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని వారి బలిదానం వృధా పోదని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగాతెలంగాణ తొలి ముఖ్యమ ంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనతో తన యొక్క ఒక నెల వేతనాన్ని ఇండియన్ ఆర్మీకి పంపించ నున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన చెక్కును త్వరలోనే జిల్లా కలెక్టర్ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు శ్రీ సేవమార్గ్ సంస్థ అధ్యక్షురాలు మునిపెల్లి ఫణిత, గోవింద పతి శ్రీవారి సేవాసంస్థ ఫౌండర్ చైర్మన్ పాలవేడు శ్రీనివాస్, పడకంటి ఇందు, నకిరేకొమ్ముల పద్మ, సరళ, కిట్టి మహిళలు భాగ్య, సుమ, గోవింద పతి శ్రీవారి సేవకులు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతిలో సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు

## ఎంపీ గురుమూర్తి లేఖ, - కేంద్ర ఆరోగ్య శాఖ స్పందన

తిరుపతి: తిరుపతిలో సిజీహెచ్‌ఎస్ (సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్) వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి కీలక పురోగతి నమోదైంది. తిరుపతి పార్లమెంటు సభ్యులు డా. మద్దిల గురుమూర్తి గత ఏప్రిల్ 4వ తేదీన కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఈ లేఖకు స్పందనగా మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో దేశవ్యాప్తంగా కొత్తగా 22 సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు కేంద్రం ఇప్పటికే ఆమోదం తెలిపిందని స్పష్టం చేసింది. వీటిలో తిరుపతిలో స్థాపించనున్న వెల్‌నెస్ సెంటర్ కూడా ఒకటిగా పేర్కొంది. తద్వారా తిరుపతిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మార్గం సుగమమవుతోంది. తిరుపతిలో సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం నిరంతర కృషి చేస్తున్న ఎంపీ డా. గురుమూర్తికి అదనపు కార్యదర్శి రోలి సింగ్ అభినందనలు తెలియజేశారు. ఈ క్రమంలో, సిబ్బంది నియామకాలకు సంబంధించి వ్యక్తిగత మరియు శిక్షణ విభాగం నుంచి అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, వెల్‌నెస్ సెంటర్ నిర్వహణకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధించి ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగం అయినటువంటి ప్రభుత్వ ఖర్చులను పర్యవేక్షించడం, సమర్థవంతమైన విధంగా ఖర్చు జరిగేలా చూసే వ్యయ విభాగానికి (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్) ఆర్థిక అనుమతుల కోసం ప్రతిపాదన పంపబడిందని తెలియజేశారు. అయితే, వ్యయ విభాగం ఈ ప్రతిపాదనపై కొన్ని వివరణలు కోరినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటి సమీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలియజేశారు. తిరుపతిలో సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుక వేగవంతంగా పూర్తి చేయడానికి ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొంది. ఈ ప్రకటన నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ కేవలం విజయవాడ, నెల్లూరు, విశాఖ పట్టణం మరియు గుంటూరు కి మాత్రమే పరిమితమైన సి.జి.హెచ్.ఎస్ వెల్ నెస్ సెంటర్ తిరుపతిలో ఏర్పాటు వలన దాదాపు 15 వేల మంది కేంద్ర ప్రభుత్వ సంస్థాగత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందినవారు ఉన్నారని వారికి సరైన వైద్యం, రిఫరల్ సౌకర్యాలను పొందేందుకు వారికి సులభతరం అవుతుందని తెలిపారు. ఎంప్యానెల్ సౌకర్యాలలో నమోదు చేసుకున్న సభ్యులందరికీ ఇన్‌పేషెంట్ చికిత్స, ఎంపానెల్డ్ హాస్పిటల్స్ మరియు డయాగ్నస్టిక్ సెంటర్లలో నగదు రహిత చికిత్స అందించబడుతుందని తెలియజేశారు.

# పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

హైదరాబాద్, : పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ

సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఇక దబిడి దిబిడే..

మొదటిపేజీ తరువాయి...

### - కీలక నిర్ణయం తీసుకున్న భారత్..

- ఇక నుంచి ఉగ్రవాద దాడిని యుద్ధ చర్యగా పరిగణించాలని నిర్ణయం..
- తీవ్రవాద చర్యలను సహించేది లేదు..
- పాకిస్తాన్‌లోకి చొరబడి వెంటాడి మరీ విధ్వంసకారులను మట్టుబెట్టాలి..
- ఉగ్రవాద చర్యలను సరైన రీతిలోనే ఎదుర్కోవాలి

ఢిల్లీ,: ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో.. దేశ రాజధాని ఢిల్లీలో నేడు ఓ కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ త్రివిధ దళాధిపతులతో అత్యున్నత స్థాయి భద్రతా సమీక్షలు చేపట్టారు. ఈ భేటీలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ అధికారులతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ లు సమావేశంలో పాల్గొన్నారు. వీరందరూ దేశ భద్రతకు సంబంధించి ప్రస్తుత పరిణామాలపై పూర్తి సమీక్ష చేపట్టారు. ముఖ్యంగా పాక్ రెచ్చగొట్టే దాడులు, కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనలు, డ్రోన్ దాడుల విషయాలు చర్చలో ప్రధానంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో భారత్ పై జరిగే ఏదైనా ఉగ్రదాడిని 'యుద్ధ చర్యగా' పరిగణించనున్నట్టు కేంద్ర ప్రభుత్వం గట్టి సంకేతాలిచ్చింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ వర్గాల ప్రకారం.. ఉగ్రదాడులను ఇక నుంచి యుద్ధ చర్యగా పరిగణించాలని నిర్ణయం తీసుకుందని, అలాగే తీవ్రవాద చర్యలను సహించేది లేదని తెలుస్తుంది. అలాగే, పాకిస్తాన్‌లోకి చొరబడి వెంటాడి మరీ విధ్వంసకారులను మట్టుబెట్టాలని, ఉగ్రవాద చర్యలను సరైన రీతిలోనే ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు..

మొదటిపేజీ తరువాయి...

పోలీస్ కమిషనర్ దీపక్ కుమార్ శుక్రవారం కమిషనరేట్‌లోని అధికారులతో సమావేశం నిర్వహించి, మాక్ డ్రిల్స్, ఫుట్ పెట్రోలింగ్ పెంచాలని ఆదేశించారు. ఆగ్రాలో విమానాశ్రయ ప్రాంతం నుంచి తాజ్ మహల్ వరకు ప్రత్యేక నిఘా పెంచారు. డ్రోన్‌లను పూర్తిగా నిషేధించారు. ప్రతిరోజూ హోటల్స్‌ని తనిఖీ చేశారు. హోటళ్లలో బస చేసే విదేశీయుల గురించి యాజమాన్యం వెంటనే సమాచారాన్ని పరిపాలనకు అందించాల్సి ఉంటుంది. తాజ్ భద్రతకు సంబంధించి సూచనలు చేసినట్లు సిటీ డీసీపీ సోనమ్ కుమార్ తెలిపారు. మాక్ డ్రిల్‌తో పాటు, ఫుట్ మార్చ్ జరుగుతుందని పేర్కొన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులను మోహరించారు. పోలీసుల సెలవులు కూడా రద్దు చేశారు. నిఘా సంస్థలను అప్రమత్తం చేశారు.




## అయిన వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు

వరంగల్, వే 10,: ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గందరగోళంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లావ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక ఊరు చొప్పున ఎంపిక చేసిన గ్రామాల్లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని, మిగిలిన గ్రామాల్లో రోజుకోతీరుగా నిబంధనల పేరుతో లబ్ధిదారుల ఎంపికలను తరచుగా మారుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి ఏడాదికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రకటించారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో 482 గ్రామాలు ఉండగా, 6,35,872 మంది జనాభా ఉన్నారు. జనా భా సంఖ్య కు అనుగుణంగా గ్రామాల వారి గా తొలుత ఇండ్ల కేటాయింపు జరిగింది. ఆ వేరకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలుగా విభజించి, క్షేత్రస్థాయికి వెళ్లి ఇండ్లు లేని లబ్ధిదారుల ఫోటోలను తీశారు. ఈ రకంగా రూపొందించిన జాబితా చాంతాడంతగా పెరిగిపోవ డంతో, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మాత్రమే ఏడాదికి ప్రభుత్వం కేటాయిస్తుండడంతో మొదటి సంవత్సరానికి గాను లబ్ధిదారుల తగ్గించేందుకు వడపోవడానికి నిర్ణయించి, అర్హులైన జాబితాలో ఉన్న లబ్ధిదారులను ఐదు భాగాలుగా చేశారు. ఆ మేర కు మళ్లీ గ్రామాల్లో కేటాయింపు చేసిన ప్రకారం చూస్తే అర్హులైన వారు ఎక్కువగా ఉండడంతో, మళ్లీ వడపోత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారుల్లో ఇండ్ల కేటాయింపు సంఖ్యకు తగ్గ ట్టుగా కుదించేందుకు కొత్త మార్గదర్శకాలను ప్రకటించారు. గతంలో ప్రభుత్వం నుండి ఇండ్లు పొందిన వారిని తొలగించారు. అలాగే ఇప్పటికే అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారిని పక్కన పెట్టారు. ఆ తర్వాత ట్రాక్టర్, కారు ఉన్న వారిని తొలగించారు. అలాగే కుటుంబంలో ఎవరైనా ప్రభు త్వ ఉద్యోగి ఉంటే వారిని కూడా పక్కకు పెట్టారు. చివరకు ఒక్క కొడుకు ఉండి పక్క గృహం ఉంటే ఇల్లు మంజూరు చేయకూడదని నిర్ణయించారు. ఈ విధంగా వడ పోసి నప్పటికి గ్రామానికి కేటాయించిన ఇండ్ల సంఖ్యకు, మొదటి విడత అర్హులైన వారికి ఇండ్లు కేటాయించే పరిస్థితి కొన్నిచోట్ల లేకపోగా, మరి కొన్ని చోట్ల సంఖ్య ఎక్కువ ఉండి అర్హులైన లబ్ధిదారుల సంఖ్య తక్కువగా ఉండటంతో వచ్చే ఏడాది జాబితాలో ఉన్న వారిని చేర్చుతున్నారు. ఇలా చేర్పులు మార్పులతోనే కాలం వెళ్లదీస్తుండడంతో ఇప్పటికీ అర్హులైన లబ్ధిదారుల ఎంపిక వ్యవహారం ఓ కొలిక్కి రావడం లేదంటున్నారు. దీనితో పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో మినహా ఇతర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు వ్యవహారం రోజుకో తీరుగా మారుతూ గందరగోళంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన వారికి పలు గ్రామాల్లో చోటు దక్కడం లేదని, ఇంకొన్ని చోట్ల అనర్హులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎంపిక చేస్తున్నారని విమర్శలు వస్తు న్నాయి. అయితే మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ ఇవ్వలేదని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. తాతల కాలం నుండి పాతకాలం మట్టి ఇంట్లోనే ఉంటున్న. మట్టి కొంతమేర కూలిపోతే రేకులు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నాం. ఇది తప్ప నాకు ఎక్కడ కూడా సెంటు భూమి లేదు. అయినా నాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయి ంచలేదు. మా ఊర్లో అత్యంత పేదల్లో నేనొక్కడిని. ఫోటో తీసుకుని వెళ్లారు. ఇల్లు గురించి అడిగితే ఎవరు సరిగ్గా సమాధానం చెప్పడం లేదు. దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి పుణ్యం కట్టుకోండి.

# నేటి నుంచి అధికారులు కాళేశ్వరంలోనే మకాం వేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం






జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 10: ఈరోజు నుండి అధికారులు కాళేశ్వరంలో మకాం వేసి, అన్ని ఏర్పాట్లను సమీక్షించి పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం కాళేశ్వరం దేవస్థానం ఈఓ కార్యాలయం లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్య శిభిరాల ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన స్టేజి, మైక్ ఇతర ఏర్పాట్లు, పారిశు ద్ధ్య చర్యలు, సిబ్బందికి ఆహార ఏర్పాట్లపై పర్యవేక్షణకు విధులు కేటాయించిన అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఈఓ కార్యాలయంలో వైద్య సిబ్బందితో వైద్య సేవలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. మూడు షిఫ్ట లలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అత్యవసర మందు లు, ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉండాలని తెలిపారు. అత్యవసర సేవలకు మహాదేవపూర్ లో 30 బెడ్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అంబులెన్స్, 108 సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం వివిఐపి ఘాట్ గోదావరిలో నీటిమట్టం, టెంట్ సిటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. టెంట్ సిటీ వద్ద వర్షం వచ్చినా బురద కాకుండా భక్తులకు ఇబ్బంది లేకుండా గ్రావెల్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, డిపిఓ వీర భద్రయ్య, ఆర్ అండ్ బి, పీఆర్ ఇంజినీరింగ్, దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటాం

### ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో మాక్ డ్రిల్

### పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



గోదావరిఖని:అనుకోని ఘటనలు ఏవైనా జరిగినట్లయితే వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టిపిసి లోని ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో భద్రత సిబ్బంది తో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే భద్రత సిబ్బంది ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అన్నారు. అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగిన, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై రక్షణ దళాలు అప్రమత్తం అయి విపత్కర పరిస్థితుల్లో రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలకు, అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా స్పందించవల్సిన తీరు పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
అరవింద్ కుమార్ సీనియర్ కమాండెంట్, ఎస్ ఆంజనేయ రాజు డిప్యూటీ కమాండెంట్, ఓ వి కె శాస్త్రి- డిప్యూటీ కమాండెంట్, జై కన్వర్- అసిస్టెంట్ కమాండెంట్ ఆకేశ్వర్ సింగ్- అసిస్టెంట్ కమాండెంట్ సిఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో, ఎన్టిపిసి హెచ్ ఆర్ మరియు భద్రతా విభాగం పాల్గొంటారు.

### ఎన్ హెచ్ నిర్మాణంలో భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా

# సరైన పరిహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో -

భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





మంథని ప్రతినిధి మే 10:జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన భూ నిర్వాసితుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు. నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా ముగిసిన ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు







కరీంనగర్ ప్రతినిధి,మే 10: కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెల సత్పతి సారథ్యంలో కరీంనగర్ జిల్లాలోని విద్యార్థులకు అనేక కార్యక్రమాలను రూపొందించడం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన అవకాశమని ఈ అవకాశాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉత్తమంగా ఉండాలని కరీంన గర్ జిల్లా విద్యాధికారి సిహెచ్.వి.ఎస్ జనార్దనా రావు సూచించారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి కరీంనగర్ జిల్లా విద్యాశాఖ మరియు అల్ఫోర్స్ విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా విద్యాధికారి సిహెచ్.వి.ఎస్ జనార్దనా రావు,మండల విద్యాధికారివేణు, ఒలంపియాడ్ సమన్వయకర్త అశోక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షులు మనోహర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సిహెచ్.వి.ఎస్ జనార్దనా రావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో అగ్రగామిగా ఉండటమే కాకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇతరులపై పైచేయి సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో గణితం మరియు సైన్స్ శాస్త్రంలో పట్టు సాధించి అనేక కొత్త విషయాలను రూపొందించి విజయాలను మెరుగుపరచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించడం చాలా శుభపరిణామని ముఖ్యంగా నరేందర్ రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. జిల్లా కలెక్టర్ నిరంత పర్యవేక్షణ వలన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని రంగాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఈ అవకాశాలను విద్యార్థులందరూ ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రోత్సాహాన్ని కలిగించి విజయం వైపు పయనించే విధంగా తీర్చిదిద్దాలని చెప్పారు. మండల విద్యాధికారి వేణు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సకాలంలో సద్వినియోగం చేసుకున్నట్ల యితే విజయాలను చాలాసులువుగా సాధించగలుగుతారని చెప్పారు. ఒలంపియాడ్ సమన్వయకర్త అశోక్ రెడ్డిమాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను ఎల్లప్పుడు కూడా అలసత్వం లేకుండా ఉపయోగించుకోవాలని మరియు వాటిలోని రహస్యాలు తెలుసుకొని ముందంజలో ఉండాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు వారు చేపడుతున్న పలు కార్యక్రమాలకు ఆకర్షితులై అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యను అందించడమే లక్ష్యంగా గత రెండు నెలల పైగా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇప్పించడం జరిగినదని,నేడు వారికి పరీక్ష నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. 8వ తరగతి విభాగంలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో డి రాణా, వి.అర్జున్, బి రాజేష్ 9వ తరగతి విభాగంలో ఆర్.శివ సాయి,టి. తేజేశ్వర్,వి.సిరిచందన్ లు నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు,

# భారత సైనికులకు మద్దతుగా జర్నలిస్టుల సంఘీభావ ర్యాలీ

### టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా శాఖ ఆధ్వర్యం లో జాతీయ జెండాల తో ప్రదర్శన



**కరీంనగర్,** ఉగ్రవాదాన్ని ప్రేరిపిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచపటంలో లేకుండా చేయాలని... జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్ అన్నారు. భారత సైనికులకు మద్దతుగా కరీంనగర్ లో జర్నలిస్టులు సంఘీభావ ర్యాలీ చేపట్టారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు హాజరయ్యారు. జాతీయ జెండాలను చేతబూని... భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారని గుర్తుచేశారు. ప్రతీకారంగా భారత్ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేసిన దాడులకు త్రివిధ దళాలు ప్రశంసలందుకున్నాయని చెప్పారు. తదనంతరం జరుగుతున్న కాల్పుల్లో పుట్టపర్తి సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యాడని తెలిపారు. ఆయన కుటుంబానికి యావత్ జర్నలిస్టులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. భారత్ పై కన్నెత్తి చూడాలంటే వణుకు పుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే - ఐజేయు అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, కోశాధికారి గాజుల వెంకట్, స్టేట్ హెల్త్ కమిటీ సభ్యులు విజయసింహారావు, ఎన్ మహేంద్ర చారి, యాంటీ ఎటాక్ కమిటీ మెంబర్ ఈద మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ శైలేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ పోలు సంపత్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి జి సతీష్, జాయింట్ సెక్రటరీ ఎచ్ సంపత్, ఎస్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, ఎలుగెటి శ్రీనివాస్, కంకణాల రఘు, రేగుల నర్సింగం కే విజయశంకర్, బి సదానందం, ఎస్ శేఖర్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వీడియో జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

జననినాదం


## రైతులకు గుడ్‌న్యూస్..

### ఈ సారి సగటు కంటే ఎక్కువగానే

# వర్షాపాతం

### సౌత్ ఏషియన్ క్లైమేట్





హైదరాబాద్,: ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య నైరుతి రుతుపవనాల సమయంలో భారత్ సహా దక్షిణాసియాలోని చాలా ప్రాంతాల్లో నగటు కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని సౌత్ ఏషియన్ క్లైమేట్ అవుట్‌లుక్ ఫోరం (గాూజూఫీ) తెలిపింది. ఈ ప్రాంతాల్లో వర్షం అంతా ఒకేలా ఉండదని.. ఉత్తర, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో కొన్ని చోట్ల సగటు కంటే తక్కువ వర్షాపాతం నమోదు కావచ్చని చెప్పింది. ఈ సంవత్సరం ఉష్ణోగ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డేటా పేర్కొంది. తొమ్మిది దేశాల వాతావరణ సంస్థలు కలిసి ఈ డేటాను సిద్ధం చేశాయి. భారత్, నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, ఆఫ్ఘనిస్తాన్, మాల్దీవులు, మయన్మార్ వాతావరణశాఖలు సంయుక్తంగా ఈ డేటాను తయారు చేశాయి. వ్యవసాయం, జలశక్తి తదితర సున్నితమైన రంగాలకు రుతుపవనాల సీజన్ గురించి ఖచ్చితమైన సమాచారం ముఖ్యమని నివేదిక పేర్కొంది. దాని సహాయంతో మెరుగైన ప్రణాళికను రూపొందించడమే కాకుండా.. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపింది. వర్షాలు ఉపశమనం కలిగించినా.. అధిక వర్షాల కారణంగా వరదలు, కొండ చరియలు విరిగిపడడం, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు కారణమవుతాయని నివేదిక తెలిపింది. గతంలో దక్షిణాసియాలో ప్రతి సంవత్సరం రుతుపవన సంబంధిత విపత్తులు వేలాది మంది ప్రాణాలను బలిగొంటున్నాయని, బిలియన్ల డాలర్ల విలువైన ఆస్తులకు నష్టం కలిగిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో నిపుణులు స్పందిస్తూ.. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో ఎల్ నినో, లా నినా పరిస్థితులు లేవని.. ఇది రుతుపవనాలపై వాటి ప్రభావం పరిమితంగా ఉంటుందని పేర్కొన్నారు. అదే సమయంలో హిందూ మహాసముద్ర డైపోల్ (xూణ) పరిస్థితుల పర్యవేక్షణ కీలకమని.. ఎందుకంటే ఇది భారత ఉపఖండం వాతావరణాన్ని అలాగే ఆఫ్రికా, ఆస్ట్రేలియాను ప్రభావితం చేస్తుందని నిపుణులు పేర్కొన్నారు.

# విశ్వాసంతో బరిలోకి



ప్రాణాలకు తెగించిన సైనికుడికి విశ్వాసానికి మారుపేరైన శునకం తోడైతే.. శత్రువుల జాడ కనిపెట్టడం, వారిని మట్టుపెట్టడం చాలా తేలిక. అందుకే సాయుధ బలగాలు సంక్లిష్టమైన సందర్భాల్లో జాగిలాలను ఆయుధంగా ఎంచుకుంటాయి. అయితే ఈ జాగిలాలతో సమరానికి వెళ్లడం ఆయుధం ప్రయోగించడం కన్నా కష్టం. నేర్పుతోపాటు ఓర్పు కూడా చాలా అవసరం. సాహసం, సహనం ఉన్నవారికే డాగ్ హ్యాండ్లర్ బాధ్యతలు అప్పగిస్తుంది సైన్యం. అలాంటి సాయుధ చర్యల్లో భారత్ తరఫున సత్తా చాటుతున్నది డాగ్ హ్యాండ్లర్ పీవీ శ్రీలక్ష్మి. కంటిచూపుతో జాగిలాన్ని నియంత్రిస్తూ, ఒంటిచేతితో శత్రువులను మట్టుబెడుతున్నది. సరిహద్దులో గస్తీ సరిగ్గా లేకపోతే దేశం ఆగమైతుంది. బోర్డర్‌లో భద్రతతోపాటు చొరబాట్లను అడ్డుకోవడంలో కీలకపాత్ర పోషించే సాయుధ బలగం అసోం రైఫిల్స్. సుదీర్ఘమైన సాయుధ దళాల చరిత్రలో ఎన్నో సాహసాలు చేసిన అసోం రైఫిల్స్‌లో సాహసనారి శ్రీలక్ష్మి ప్రత్యేకం. అప్రమత్తత, తెగువ, శత్రువు పన్నిన కుట్రను చాకచక్యంగా భగ్నం చేసే నేర్పరిగా ఆమెకు మంచి పేరుంది. ఆ నైపుణ్యాలే అసోం రైఫిల్స్‌లో మొట్టమొదటి మహిళా డాగ్ హ్యాండ్లర్‌గా ఆమెను చరిత్రలో నిలిచిపోయేలా చేశాయి. శత్రువుకు చిక్కకుండా సాయుధ చర్యలో పాల్గొనడం సైనికుల సాధారణ విధి. కానీ, కొన్ని ప్రత్యేకమైన లక్ష్యాలు ఛేదించడం కోసం అదనపు నైపుణ్యాలు ఉండాలి. జాగిలాలతో కలిసి శత్రువుపై దాడి చేయడం కూడా అలాంటిదే. డాగ్ హ్యాండ్లర్ విధి మాటువేసి శత్రువును మట్టుబెట్టడమే కాదు%ెూ% అంతకుమించిన సాహసం చేయాలి. ఒక చేత్తో ఆయుధం, మరో చేత్తో జాగిలాన్ని వెంటబెట్టుకుని సమరంలోకి దూకాలి. శత్రువు జాడ కనుక్కునే క్రమంలో ఏ మాత్రం అలికిడి అయినా ప్రాణాలకే ప్రమాదం. అందుకే ఎంతో అప్రమత్తత, సహనంతోపాటు మరెన్నో అదనపు మెలకువలు ఉండే వారికే ఈ డాగ్ హ్యాండ్లర్ బాధ్యతలు అప్పగిస్తారు. సైనికులను హతమార్చేందుకు ఏర్పాటుచేసిన బాంబులను గుర్తించడం, వాటిని నిర్వీర్యం చేయడం ఇవన్నీ డాగ్ హ్యాండ్లర్స్ చాకచక్యంగా చేయాలి. సైనిక జాగిలాలకు ఎంతటి శిక్షణ ఉంటుందో, వాటిని ఉపయోగించే (డాగ్ హ్యాండ్లర్స్) వారు కూడా అంతే సాధన చేయాల్సి ఉంటుంది. ఆత్మరక్షణతోపాటు జాగిలాన్ని కాపాడుకోవడం, దాన్ని దాడిలో ఉపయోగించడం కీలకం. ఇన్నిట్లో ప్రతిభ కలిగిన శ్రీలక్ష్మి డాగ్ హ్యాండ్లర్‌గా ఎంపికై మహిళలం దరూ గర్వపడే విజయం సాధించింది. సైనిక చర్యల్లో అత్యంత సమర్థంగా పనిచేసే శునక జాతిగా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బెల్జియన్ మాలినోయిస్ జాతి జాగిలాలతో కలిసి ఆమె పనిచేస్తున్నది. పురుషాధిక్యత ఉన్న సైన్యంలో లింగ సమానత్వానికి ఒక బాట వేసింది. శ్రీలక్ష్మి విజయాల స్ఫూర్తితోనే అసోం రైఫిల్స్‌లో 4 శాతంగా ఉన్న మహిళా సైనికులను ఆరేండ్లలో పది శాతానికి పెంచాలని సైన్యం భావిస్తున్నది. స్త్రీ శక్తితో మరెన్నో విజయాలు సాధించాలనే లక్ష్యంతో..!

# పహల్గాం దాడి-భారత్ స్పందన




మే ఏడవ తేదీ అర్ధరాత్రి తర్వాత భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ భూభాగంలోని తొమ్మిది టెర్రరిస్టు స్థావరాల విధ్వంసం లక్ష్యంగా సైనిక చర్య ప్రారంభించాయి. పహల్గాంలో భారతీయ పర్యాటకులను అమానుషంగా బలిగొన్న హత్యాకాండకు ప్రతిస్పందన అవసరమన్న దానిపై దేశంలో విభిన్న దృక్పథాలుగల అన్ని పార్టీల మధ్య ఏకాభిప్రాయం వుంది. భారత ప్రభుత్వం, సైనిక దళాల ప్రతినిధులు సమర్పించిన సాక్ష్యాధారాలు లష్కరే తోయిబా దీని వెనక వుందని నిరూపించాయి. లష్కరేను పాకిస్తాన్ పాలక వ్యవస్థ నేరుగా నడిపిస్తుంటుంది. ఐక్యరాజ్యసమితి ఇప్పటికే దాన్ని టెర్రరిస్టు సంస్థగా అధికారికంగా ప్రకటించింది. దేశంలో మతపరమైన విభజన రగిలించడానికే పహల్గాం దాడి జరిగిందని పత్రికా గోష్టిలో మాట్లాడిన విదేశాంగ కార్యదర్శి స్పష్టంగా పేర్కొన్నారు. అది నిజం. అలాంటప్పుడు భారత దేశపు ప్రధాన మీడియా, సోషల్ మీడియా ఈ కుట్రను గమనంలోకి తీసుకున్నాయా అనేది ప్రత్యక్షంగా కనిపిస్తూనే వుంది.

ఆ మీడియాలో విష ప్రచారం: మితవాద, మతవాద మీడియా సంస్థలలో అత్యధిక భాగం తమ పోస్టులలో, ప్రసారాలలో కాలకూట విషం కక్కుతున్న తీరు కూడా అందుకు ఏమీ తీసిపోయేలా లేదు. ఇంకా చెప్పాలంటే పహల్గాంలో టెర్రరిస్టు మారణకాండ సాగించిన వారిలాగే వీరు కూడా ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తుంది. కనుక కేవలం పైకి కనిపించడానికే గాక కచ్చితమైన చర్యలతో మనం ఈ మీడియావరణం వెదజల్లే విషానికి విరుగుడు తీసుకురావాలి. ఈ లక్ష్యం సాధించేందుకు భారత రాజ్యాంగంలో కావలసిన నిబంధనలున్నాయి. మరింత జాగ్రత్త పడాలి: లక్ష్యాలను కచ్చితంగా నిర్దేశించుకుని పరిస్థితి మరింత ప్రజ్వలనకు దారితీయకుండా సైనిక చర్య జరిపినట్టు భారత పాలక వ్యవస్థ చెబుతున్నది. సమకాలీన ప్రపంచంలో ఒక పూర్తి స్థాయి సైనిక ఘర్షణ రాజకీయ భౌగోళిక ప్రభావాలు వినాశకరంగా వుంటాయనేది బాగా తెలిసిన విషయమే. కనుక మనం మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి వుంటుంది. ఎందుకంటే ఈ విధమైన చర్యలు ఒకదానికొకటిగా దారితీసి మరింత రగులుకొనే ప్రమాదం ఎప్పుడూ వుంటుంది. అందుకు ఎలాంటి అవకాశమివ్వకుండా జాగ్రత్త పడాలి. వాటి ఉనికి లేకుండా చేయడమే ఇక్కడ లక్ష్యంగా వుండాలి. సాక్ష్యాధారాల సేకరణ: పాకిస్తాన్ పాలక వ్యవస్థపై మరింతగా దౌత్యపరమైన రాజకీయమైన ఒత్తిడి తేవడానికి భారత దేశం మరింత విశ్వసనీయమైన సాక్ష్యాధారాలు పోగు చేయాలి. పహల్గాం ఘాతుకానికి కారకులైన వారిని బోనెక్కించాలి. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి టెర్రరిస్టు దాడులకు పాల్పడకుండా శిక్షలు పడేలా చూడాలి. శాంతి సుస్థిరత: అన్నిటినీ మించి ఇరు దేశాల ప్రజల సౌభాగ్యం కోసం, ప్రగతి కోసం శాంతి సుస్థిరతలు కాపాడబడాలి. భారత దేశం బహుళత్వంతో కూడిన సమాజం. భిన్నత్వంలో ఏకత్వం దాని అతి పెద్ద బలం. దాన్ని అలాగే నిలబెట్టుకోవాలి. మన ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు అసలు ఆస్కారం ఇవ్వరాదు. అస్తిత్వం ప్రాతిపదికన విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి.


# సీనియర్లు రాజకీయ సన్యాసం

విశాఖపట్టణం, మే 10,: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని వచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు. ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరి జిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలో తప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.

## భారత సైనికులకు మద్దతుగా విశేష అభిషేకం, కోటి జపం, మహామృత్యుంజయ జపం

జమ్మికుంట (ప్రజాక్రాంతి) మే 10.:భారత సైనికులకు మద్దతుగా మరియు వారి క్షేమం కొరకు తేదీ 12 -5 -2025 సోమవారం రోజున శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడి )శివాలయం లో ఉదయం 9:00 గంటలకు అన్నపూర్ణ సేవా సమితి వారు మరియు భక్తుల ఆధ్వర్యంలో 108 లీటర్ల పాలతో మరియు 108 కొబ్బరికాయ ల తో విశేష అభిషేకం మరియు కోటి జపము మహా మృత్యుంజయ జపము ప్రారంభము అవుతుందని అన్నపూర్ణ సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు..

## పెళ్లయిన మూడు రోజులకే ఆర్మీ పిలుపు..



భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొనగా... వివాహ సెలవులకు ఇంటికొచ్చిన జవాన్‌కు ఆర్మీ నుంచి ఎవర్జెన్సీ కాల్ వచ్చింది. దీంతో పెళ్లయిన మూడు రోజులకే భార్యను వదిలి విధుల కోసం దేశ సరిహద్దుకు వెళ్లిపోయారు. "నా సిందూరాన్ని దేశ రక్షణ కోసం బార్డర్‌కు పంపుతున్నా" అంటూ నవవధువు తన భర్తను పంపించింది. వివరాల్లోకి వెళితే... మహారాష్ట్రలోని జల్గావ్‌లోని పచోరా తాలూకా పుంగావ్‌కు చెందిన జవాన్ మనోజ్ జ్ఞానేశ్వర్ పాటిల్‌కు పచోరా తాలూకాలోని కలాంసర గ్రామానికి చెందిన యామినితో ఈనె 5న (సోమవారం) పెళ్లయింది. అయితే, మంగళవారం యుద్ధంలాంటి పరిస్థితిలో, వెంటనే విధులకు హాజరు కావాలని అతనికి ఆదేశం వచ్చింది. ఆ ఆదేశం మేరకు మే 8న (గురువారం) బార్డర్‌కు బయలుదేరాడు. జవాన్ పాటిల్‌కు వీడ్కోలు పలికేందుకు నూతన వధువు, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు కలిసి పచోరా రైల్వే స్టేషన్‌కు వచ్చారు. దేశాన్ని రక్షించడానికి తన సిందూరాన్ని పంపుతున్నానని నవవధువు యామిని పాటిల్ వీడ్కోలు పలుకుతూ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాటిపై నెటిజన్లు తమదైనశైలిలో స్పందిస్తున్నారు.

# పాక్ ఫేక్ న్యూస్ వార్!




భారత్‌పై దాడికి దుస్సాహసం చేసిన పాకిస్థాన్‌కు.. భారత్ చేస్తున్న ప్రతిదాడిని తట్టుకుని నిలబడలేక ముచ్చెమటలు పడుతున్నాయి. పాకిస్థాన్ ప్రయోగిస్తున్న మిసైళ్లను భారత సైన్యం లేచీలేవంగనే తుత్తునియలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ తమ దేశంలోని సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేసుకుంటున్నది. మీరు తగినంత పెద్ద అబద్ధం చెప్పి దాన్ని పదేపదే చెప్తూ ఉంటే చివరికి ప్రజలు దానిని నమ్మడం ప్రారంభిస్తారు. ఆ అబద్ధాన్ని రాజకీయ, ఆర్థిక, సైనిక పరిణామాల నుంచి రాష్ట్ర ప్రజలను రక్షించగలిగినంత కాలం మాత్రమే అబద్దాన్ని కొనసాగించవచ్చు. అందువల్ల సమాజంలో అసమ్మతిని అణచివేయడానికి అన్ని అధికారాలను ఉపయోగించడం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే సత్యం అబద్ధానికి ప్రధాన శత్రువు అంటూ నాజీ ప్రచారమంత్రి జోసెఫ్ గోబెల్స్ ప్రభుత్వవర్గాలకు, పార్టీ అనుచరులకు చెప్పేవాడు. ఇప్పుడు పాకిస్థాన్ కూడా ఇదే సూత్రాన్ని అనుసరిస్తున్నట్టు స్పష్టమవుతున్నది. ఫేక్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్: ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ సోషల్ మీడియాలో భారత్‌పై అబద్ధపు ప్రచారాన్ని చేపడుతున్నది. పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియాలో ఈ ప్రచారానికి తెరలేపింది. ఈ ప్రచారం కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాదు, మ్యానిపులేట్ చేసే చర్యగా అభివర్ణించవచ్చు. జమ్మూ ఎయిర్‌పోర్ట్ తగలబడిపోయిందని పాకిస్థాన్ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నది. ఈ ఫొటోలు నిజం కావని భారత్‌కు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో-పీఐబీ తేల్చేసింది. ఈ ఫొటోలు ఇప్పటివి కావని వెల్లడించింది. అసలు ఈ ఫొటోలు ఇండియాకు చెందినవే కావని, 2021 ఆగస్టులో కాబూల్ ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన బాంబింగ్‌కు సంబంధించిన పాత ఫొటోలని తెలిపింది. కానీ వీటిని జమ్మూ ఎయిర్‌పోర్ట్ ఫొటోలుగా పాకిస్థాన్ ప్రచారం చేస్తున్నదని పేర్కొన్నది. ఏటీఎంలు మూతపడ్డాయట : పాత వీడియోలను కొత్త వీడియోలుగా ప్రచారం చేస్తున్న పాకిస్థాన్ కొత్తసీసాలో పాతసారా పోసినట్టుగా వ్యవహరిస్తున్నది. ఇండియా మీద దాడి చేశామంటూ పాకిస్థాన్ సైన్యం తమ దేశ ప్రజల ముందు చెప్పుకుంటున్నది. అలాగే ఇండియాలో ఏటీఎంలు మూతపడ్డాయని సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నది. ఈ ఫేక్ న్యూస్‌ను పీఐబీ కొట్టిపారేసింది. భారత్‌లో ఏ ఒక్క ఏటీఎం కూడా మూతపడలేదని, మరింత క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నది. వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు కూడా ఇదే విషయాన్ని తేల్చిచెప్పారు.

గుజరాత్ ఎయిర్‌పోర్ట్‌పై దాడి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లోని ఎయిర్‌పోర్ట్‌ను ధ్వంసం చేశామంటూ పాక్ సైన్యం సోషల్ మీడియా ప్రచారం చేసుకుంటున్నది. 2021 జులై 7వ తేదీన ఒక ఆయిల్ ట్యాంకర్ పేలిపోయిన ఫొటోలను జతచేసి, ఇవే గుజరాత్ ఎయిర్‌పోర్ట్ ఫొటోలంటూ ఫేక్ న్యూస్ వైరల్ చేస్తున్నది. ఇరుదేశాల మధ్య టెన్షన్ వాతావరణం ఉన్నందున బీసీసీఐ ఐపీఎల్ మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. కానీ ఈ వార్తను కూడా పాక్ మరోవిధంగా ప్రచారం చేసుకుంటున్నది. కలకత్తా వెదర్ రిపోర్టు ప్రకారం ఐపీఎల్ మ్యాచ్ రద్దు అయ్యిందని ప్రచారం చేసుకుంటున్నది.

జలంధర్‌లో డ్రోన్ అటాక్: ఎప్పుడో ఏదో ప్రాంతంలో పంటపొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు పాక్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇది జలంధర్‌లో తాము చేసిన డ్రోన్ అటాక్ అంటూ పాక్ ప్రచారం చేస్తున్నది. ఈ ఫేక్ వార్తను కూడా పీఐబీ కొట్టిపారేసింది. ఆపరేషన్ సిందూర్-2 ప్రారంభమైన తర్వాతే పాకిస్థాన్ లింక్డ్ అకౌంట్స్‌లో ఇలా చాలా రకాలుగా తప్పుడు ప్రచారం జరుగుతున్నది. భారతదేశంలోని ఎయిర్‌పోర్టులు మూతపడ్డాయని మరో వార్త ప్రచారంలో ఉంది. దేశంలో ఎక్కడా ఎయిర్‌పోర్ట్‌లు మూతపడలేదు. సెక్యూరిటీ తనిఖీలను దృష్టిలో పెట్టుకుని, ప్రయాణికులు మూడు గంటల ముందుగా ఎయిర్‌పోర్ట్‌కు రావాలని మాత్రమే అధికారులు సూచించారు. ఇలా యుద్ధంలో పాకిస్థాన్ పలాయనం చిత్తగిస్తూ తమ దేశంలో మాత్రం ఫేక్ వీడియోలను వైరల్ చేసుకుంటున్నది. పాకిస్థాన్ ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేసుకుంటున్నప్పటికీ సోషల్‌మీడియా యుగంలో ప్రపంచం నిజాలు తెలుసుకుంటున్నది. పాకిస్థాన్ నవ్వుల పాలవుతున్నది.

## వీర జవాన్ మురళి నాయక్ కు శ్రద్ధాంజలి ఘటించిన జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లిమే 10: దేశ రక్షణ కోసం పోరాటం సాగిస్తున్న జమ్మూకాశ్మీర్ లో పాకిస్తాన్ ముష్కరులు జరిపిన కాల్పులలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి చెందడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండలంలోని చౌలమద్ది గ్రామంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్నాయకులు గ్రామస్తులతోకలిసి కొవ్వతులతో అమర జవాన్ మురళి నాయక్ కు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ, దేశ సైనికులకు దేశ ప్రజలందరూ కూడా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అన్నారు. సైనికులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావుతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి , తిరుమల గంగాధర్, జట్టిలింగం , మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాజేందర్రెడ్డి, రాజం యాదవ్, నయీం, ఎంబేరి నాగభూషణం, నేమురి భూమయ్య, శ్రీరాముల అమరేందర్, గ్రామమహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## ఉచితంగా అంబలి పంపిణీ చేయడం హర్షనీయం



కమాన్ పూర్ మే 10: వేసవిలో పిరమిడ్ వారు ఉచితంగ అంబలి పంపిణీ చేయడం హర్షనీయమని కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ అన్నారు. శనివారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద గల తాజ్ అండ్ ఫ్రెండ్స్ టెంట్ హౌస్ వద్ద బాటసారిలకు అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దాహర్తి తీర్చేది ఆకలి తీర్చేది ఒక్క అంబలి మాత్రమే అని పేర్కొన్నారు. ఇటువంటి అంబలిని రోజువారీగా పిరమిడ్ సంస్థ వారు పంపిణీ చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు అని అన్నారు. పిరమిడ్ వారు మరిన్ని ప్రజా ఉపయోగకర పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాజేశం, మాస్టర్ సత్యం, శ్రీనివాస్ సంతోష్ శంకర్ మచ్చ సంతోష్ యశ్వంత్ పుష్పలత నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 13 న చార్మినార్ లో హెరిటేజ్ వాక్



హైదరాబాద్, మే 10,: తెలంగాణలో మిస్ వరల్డ్ 2025 పోటీల నిర్వహణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా హైదరా?బాద్ బ్రాండ్ వ్యాల్యూ ఓ రేంజ్ లో పెరుగనుందని రాష్ట్ర ప్రభుత్వం కోటి ఆశలు పెట్టుకుంది. ఈ క్రమంలో ప్రపందేశాల దృష్టి భాగ్యనగరంవైపు మళ్లించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకెళుతోంది. తాజాగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ రోడ్లపై మిస్ వరల్డ్ ప్రతినిధి బృందం హెరిటేజ్ వాక్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మి నార్ , లాడ్ బజార్ లతోపాటు ఇక్కడ సాంస్కృతిక వైభవాన్ని, వైవిధ్యా న్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు. 120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను లైవ్ లో చూసేందుకు ఈవెంట్ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల కు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేసింది. చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.నిజాం పాలనలో వెలసిన లాడ్ బజార్ కు 400 సం వత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడ అదనపు ఆకర్షణగా చెప్పవచ్చు. ప్రతీ ఏటా పెళ్లిళ్ల సీజన్ లో ఈ లాడ్ బజార్ లో ఇసుకవేస్తే రాలనంతగా జనం పోటెత్తుతారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి.ఈ బజార్ కు హస్తకళా హబ్ గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి సాంప్రదాయిక హస్త, శిల్పకళ వస్తువులు ఇక్కడ లభిస్తాయి. లాడ్ బజార్ వీధుల్లో అత్తర్ సువాసనలు ఓ అద్భుతం, ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్ కి ప్రతీకగా నిలిచింది. ఓల్డ్ సిటీ యొక్క ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక ఆనవాళ్లు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్దులను ముగ్ధులను చేస్తాయి.1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండో-ఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు “హార్ట్” గా ఉంది. మినార్లపై నుండి చూస్తే ఓల్డ్ సిటీ వీధులు, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి.ఇది నిజాం కాలం నుండి నేటి వరకు హైదరాబాద్ కు తిరుగులేని ఐకాన్ గా నిలిచింది. చార్మినార్ వీధుల్లో 120 దేశాలకు పైగా మిస్ వరల్డ్ ప్రతినిధులు హెరిటేజ్ వాక్ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సాధారణ రోజుల్లో సైతం సమస్యాత్మక ప్రాంతం కావడం, అందులోనూ ప్రస్తుతం ఇండియా,పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న నేధపధ్యంలో ఓల్డ్ సిటీ హెరిటేజ్ వాక్ పై తెలంగాణ పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిసారించింది.ఇప్పటికే హైదరాబాద్ కు ఉగ్రవాదుల నుండి దాడుల ముప్పు పొంచి ఉండటంతో , తే?డా వస్తే ప్రపంచ దేశాల ముందు హైదరాబాద్ తోపాటు దేశ ఖ్యాతి దెబ్బతినే అవకాశం ఉండటంతో ప్రభుత్వం హెరిటేజ్ వాక్ ను సీరియస్ గా తీసుకుంది. మిస్ వరల్డ్ ప్రతినిధులు వాక్ చేసే ప్రాంతాన్ని ఇప్పటి నుండి పోలీసులు క్షున్నంగా పరిశీలిస్తున్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై నిఘాపెట్టారు. హెరిటేజ్ వాక్ కు 24 గంటల ముందునుండే భద్రతా బలగాలు హెరటేజ్ వాక్ జరిగే ప్రాంతాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకోనున్నాయి. మొత్తం గా ఓల్డ్ సిటీలో 120దేశాల ప్రతినిధులు వాక్ ఉత్కంఠగా మారింది.

## సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

వనపర్తి: ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి నల్లమల్ల ఏజెన్సీ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభోత్సవానికి సీఎం ముఖ్య అతిధిగా వస్తున్నారు.ఈ పర్యటన ఏర్పాట్లను అచ్చంపేట స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పర్యవేక్షించారు. శనివారం మన్ననూర్ నల్లమల్ల ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో జిల్లా అధికారులతో భేటి అయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైబన్ గైయక్వాడ్, నాగర్ కర్నూల్ జిల్లా డిపిఓ రోహిత్ గోపిడి, అచ్చంపేట రెవెన్యూ డివిజనల్ అధికారిని మాదేవి. అచ్చంపేట డిఎస్పీ శ్రీనివాసులు, డివిజన్ సిఐలు ఎస్ఐ లు. తాసిల్దార్లు. ఎంపీడీవోలు. ఐటీడీఓ ఉన్నత అధికారులు. సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిక్కుడు అనురాధ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిని ప్రారంభించింది ఈరోజే




( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): హైద్రాబాదులో రవీంద్ర భారతి అంటే ఒక సాంస్కృతిక కళా భవనము.సైఫాబాద్ ప్రాంతంలో నిత్యమూ ఏదో ఒక సాంస్కృతిక కార్యక్రమము జరుగుతూ రద్దీగా ఉంటుంది. దీనిని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో 1960, మార్చి 23వ తేదీన రవీంద్రభారతికి శంకుస్థాపన చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా రవీంద్రభారతి 1961, మే 11న ప్రారంభించబడింది. మంచి ప్లానింగ్, పార్కింగ్ సదుపాయాలు, చుట్టూ ప్రహరీలతో కట్టబడిన ఈ భవనము చూపులకు కనువిందు చేస్తూ ఉంటుంది. మొదట్లో ప్రభుత్వమే రవీంద్రభారతి నిర్వహణను చూసుకునేది. 1963లో స్వయంప్రతిపత్తి హోదా కల్పించడంతో 1989 వరకు మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో దీని నిర్వహణ కొనసాగింది. 1989 నుంచి రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖకు అప్పగించడంతో, ఆ శాఖ సంచాలకులే దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటున్నారు.

ఇది మొత్తం ఏ సి (సెంట్రల్ ఏయిర్ కండిషన్ సిస్టం) చేయబడిన ఆడిటోరియం. స్టేజి ప్రక్కన కల గ్రీన్ రూమ్స్ అన్ని సదుపాయాలు కలిగి ఉంటాయి. క్షణాలలో స్టేజి అలంకరణ మార్పు చేస్తుంటారు.అందమైన ఉద్యానవనములు, ఫౌంటెన్స్, చుట్టూ ఉన్నాయి. ఒకేసారిగా వెయ్యి మంది కూర్చుని చూసే వీలు కల అతి పెద్ద ఆడిటోరియం. సమావేశాలకోసం సమావేశ మందిరం ఉంది. దీనిలో 150మంది కూర్చోవచ్చు. సినిమా ప్రదర్శనల కోసం పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్ ఏర్పాటుచేయబడింది. దీనిలో 112 సీట్లు ఉన్నాయి. రవీంద్రభారతి ప్రాంగణంలో ఘంటసాల కళా వేదిక ఉంది.దీనిని రెండు అంతస్తులుగా నిర్మించారు.ముందు వైపు హాలులో రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహము ఉంది. దీని తలుపులు, ప్రక్క గోడలు అన్నిటికి నాణ్యమైన కలపను వాడారు. జానపద, గ్రామీణ, ఆదివాసీ, శాస్త్రీయ కళారూపాల ప్రదర్శకు దశాబ్దాలపాటు వేదికగా నిలవడంతోపాటు సంప్రదాయ నాటక ప్రదర్శనకు, ఆధునిక నాటక ప్రయోగానికి కేంద్రంగా నిలిచిన రవీంద్రభారతికి ఇంటాక్ హైదరాబాద్ చాప్టర్ వారు 2017, ఏప్రిల్ 18న ఇంటాక్ వారసత్వ అవార్డును అందించారు.

# స్లీపర్ సెల్స్పై డేగ కన్ను

హైదరాబాద్, మే : ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయిపహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికల జారీ చేశాయి. దాంతో.. కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయాలని, బలగాలు అప్రమత్తంగా ఆదేశించింది. ఈ క్రమంలోనే.. దేశంలో అలెర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్లో ముష్కర కర్కశకాండ వెనుక లోకల్ స్లీపర్సెల్స్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్లీపర్ సెల్స్ హెల్ప్ లేకుండా ఇలాంటి దాడి చేయడం అసాధ్యమని భద్రతా వర్గాలు కూడా భావిస్తున్నాయి.అందుకు అనుగుణంగానే.. ఉగ్రవాదులు.. వారికి సహకరించినవారి ఇళ్లపై భారత ఆర్మీ ఇప్పటికే ఉక్కుపాదం మోపింది. ఇప్పుడు ఏకంగా.. ఆపరేషన్ సింధూర్తో ఖూఐలోని ఐదు ఉగ్ర స్థావరాలతోపాటు పాకిస్తాన్లోని నాలుగు టెర్రర్ క్యాంపులపై ఎయిర్ స్ట్రైక్ చేసి పాక్ ఉగ్రమూకల పీచమణిచింది. అయితే, గతంలో దేశంలో ఎక్కడ ఉగ్ర కుట్రలు బయటపడ్డా వాటికి సంబంధించిన లింకులు హైదరాబాద్లోని స్లీపర్ సెల్స్కు కనెక్ట్ అయిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.ఒకవైపు మిస్ వరల్డ్ పోటీలు.. మరోవైపు వార్ ఇండికేషన్స్తో హైదరాబాద్పై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఆపరేషన్ సింధూర్, అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సమీక్ష చేశారు. తెలంగాణలో భద్రత కట్టుదిట్టం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రధానంగా.. ఎయిర్పోర్ట్లు, విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రత పెంచాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా నిఘా వ్యవస్థ పటిష్టానికి ఆదేశించారు. కేంద్ర రక్షణ రంగ సంస్థల దగ్గర మరింత భద్రత పెంచాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన టూరిస్టులకు తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే.. అత్యవసర పరిస్థితి ఎదురైతే నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా ఆహార నిల్వలు తగినంత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెడికేటెడ్ మానిటరింగ్తో ఎప్పటికప్పుడు రిపోర్ట్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణ నిర్ణయాలకు వీలుగా 24/7 అందుబాటులో అందుబాటులో ఉంటామని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. అటు.. కమాండ్ కంట్రోల్ సెంటర్లో నిఘా వ్యవస్థ పనితీరును సీఎం రేవంత్రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరోవైపు.. ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిస్థితులు, సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వివిధ శాఖల ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. విశాఖలోని తూర్పు నౌకాదళ కమాండ్ పరిధితో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న కీలకమైన రక్షణ రంగ సంస్థల దగ్గర భద్రత, తీరప్రాంత రక్షణపైనా చర్చించారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కునేలా అన్ని స్థాయిల్లోనూ అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వాల సన్నద్ధతపై కేంద్రం చేసిన సూచనలను పూర్తిగా అమలు చేయాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల్లో భద్రతపై ప్రధానంగా దృష్టి పెట్టాలని మెరైన్ పోలీసులను ఆదేశించారు. నౌకాదళం, కోస్ట్గార్డు ఇతర రక్షణ దళాలతో సమాచారం పంచుకోవాలన్నారు.

తిరుమల లాంటి ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.మొత్తంగా.. భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో ఏపీ, తెలంగాణ అలెర్ట్ అయ్యాయి. రాబోయే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేలా అన్ని శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నాయి. అందులోనూ.. గత అనుభవాల దృష్ట్యా హైదరాబాద్లోని స్లీపర్ సెల్స్ యాక్టీవ్పై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టడం ఆసక్తి రేపుతోంది.

## విద్యుత్ వైర్లను సరి చేయించిన మాజీ జెడ్పిటిసి




కమాన్ పూంమే 10. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ తీగలను ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి సరి చేయించారు.కల్వచర్ల గ్రామంలోనీ గణేష్ నగర్ లో విద్యుత్ తీగలు కిందికి ఉండడంవల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాటిని సరిచేయాలని గణేష్ నగర్ వాసులు మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి కి తెలియజేయగా వెంటనే సొంత ఖర్చుతో జె సి బి నీ ఏర్పాటు చేసి విద్యుత్ అధికారులతో మాట్లాడి లైన్ మెన్ లు ఆకుల శీనువాస్, ప్రభాకర్ పర్యవేక్షణలో వైర్లను సరి చేయడం జరిగింది. ఇట్టి పనులకు గ్రామస్తులు కూడా సహకరించారు. విషయం తెలిసినా వెంటనే సమస్యను పరిష్కరించిన మాజీ వెంకటరమణ రెడ్డికి, విద్యుత్ అధికారులకు, లైన్మెన్ లకు గ్రామ ప్రజలు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేము కనకయ్య,మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు

## దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ని.వ మే 10 : దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు నా సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు.నేను భారతీయుడను- నేను భారత సైన్యానికి మద్దతుగా నిలబడతానని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి భారతీయుడు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా నిలబడవలసిన సమయం వచ్చిందన్నారు. సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు నా సెల్యూట్ చేస్తున్నానని పేర్కొన్నారు.దేశ ప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ, తమ కర్తవ్యంగా దేశ రక్షణ నిధికి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు విరాళం అందజేసినట్లు తెలిపారు. పహాల్గంలో అమాయక ప్రజల ఉసురు తీసి విర్రవీగుతున్న ఉగ్రముకలు, వారిని భారతదేశం పైకి ఉసిగలిపిన పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇండియన్ ఆర్మీ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిందని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియన్ ఆర్మీకి భారతదేశ పౌరులు మద్దతుగా నిలబడే సమయం వచ్చిందన్నారు. నేను భారతీయుడిని, దేశ సరిహద్దుల్లో విరోచితంగా పోరాడుతున్న భారత వీర జవాన్లకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమకు తోచిన విధంగా దేశ రక్షణ నిధికి విరాళం అందజేయాలని సూచించారు.





# బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

**జననినాదం,శ్రీసత్యసాయి,మే10:** ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు-, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో జరుగ నున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటు-ంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ- సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు- చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటు-ంబానికి అన్ని విధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే మురళీనాయక్ కుటు-ంబాన్ని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ జన్మస్థలమైన ముంబైలో ఏర్పాటు- చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు- ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు.

**నివాళి అర్పించిన మంత్రి సవిత**
**ఊరేగింపుగా స్వగ్రామానికి చేరిక**
**నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**
**హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్**
**ఒక నెల జీతం సాయంగా ప్రకటించిన బాలయ్య**



మురళీ నాయక్

## ప్రజల రద్దీ గల ముఖ్యమైన ప్రదేశాలలో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్.

గోదావరిఖని : భారత సరిహద్దు లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో గల గోదావరిఖని బస్టాండ్ , మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జిఎం ఆఫీస్, గౌరవ కోర్ట్ పరిసరాలు మరియు ముఖ్యగా ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్ మరియు డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరియు పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలలో గోదావరిఖని ఏసిపి మరియు ఇన్స్పెక్టర్ స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఏసీపి తెలిపారు.

ఇట్టి తనిఖీ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు భూమేష్ రమేష్ శ్రీనివాసులు, కోటేశ్వర్, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం





ఏడాది పొడవునా ఉరుకులు..పరుగులతో పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఈ వేసవి ఓ ఆట విడుపు. ఇన్నిరోజులూ టైంటేబుల్ ప్రకారం తమ కాలకృత్యాలు తీర్చుకుని, అల్పాహారం పూర్తిచేసుకుని రరుమంటూ పాఠశాలలకు పరుగెత్తేవారు. ఇప్పుడు హమ్మయ్యా%ౌ%అంటూ ఊపిరి పీల్చుకుంటున్నారు. వేసవి రెండు నెలలు వీరికి సెలవులు. తల్లిదండ్రులు ఏమాత్రం గాబరా పడకుండా కొన్ని చిట్కాలు పాటించటం ద్వారా తమ పిల్లలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి ఆనందం, సంతోషాన్ని ఇస్తూనే వారికి నచ్చిన, మెచ్చిన ఆసక్తులపై శిక్షణలు ఇప్పించొచ్చు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వంతోపాటుగా క్రీడాపాధికార సంస్థలు, ప్రయివేటు సంస్థలు ఉచిత క్రీడా శిభిరాలు కొనసాగిస్తున్నాయి. చెస్ కోచింగ్‌లు ఆహ్వానిస్తున్నాయి. ఖోఖో, బ్యాడ్మింటెన్, క్రికెట్, వాలీబాల్, రన్నింగ్, ఈత తదితర పోటీల్లో శిక్షణా శిబిరాలు నడుస్తున్నాయి. ఇవి ఇండోర్, అవుట్‌డోర్‌లోనూ కొనసాగుతున్నాయి. తమ పిల్లల ఆసక్తిని బట్టి తల్లిదండ్రులు ఆయా శిక్షణా శిబిరాల్లో చేర్పించొచ్చు. లేనిపక్షంలో ఎప్పుడూ ఫోన్లు, వీడియోగేమ్స్, సోషల్‌మీడియా, టీవీలకు అతక్కుపోతుంటారు. ఈ గోలలో పడి కొందరు పిల్లలు తిండి కూడా సరిగ్గా తినరు. ఫోన్ ఇచ్చేయమంటే కోప్పడుతుంటారు. అలుగుతుంటారు. అందుకే వారిని బుజ్జగిస్తూ మంచిగా మాట్లాడుతూ వారి వేసవి సెలవులు వృథా కాకుండా కొత్త నైపుణ్యాలు నేర్పించటం ఎంతో ఉత్తమం. ఏమైనా భయపెట్టి ఏదో ఒకటి చదివిద్దామంటే మొండి కేస్తుంటారు జాగ్రత్త. ఇలాంటి సమయంలో కొన్ని చిన్నపాటి చిట్కాలు పాటిస్తే వారు కూడా మనదారిలోకి వచ్చి చెప్పింది చెప్పినట్లుగా చేస్తారు. ఏదైనా ఇబ్బందులుంటే భయంలేకుండా చెప్పేస్తారు. ఆ తర్వాత ఏదైనా చదివించాలనుకుంటే దానిని కూడా ఫాలోఅవుతుంటారు.

ఒత్తిడి చేయొద్దు : సెలవు రోజుల్లో కూడా ఏదో ఒక నైపుణ్యం నేర్చుకుంటే బాగుంటుంది నానా, కన్నా, బుజ్జి అంటూ పిల్లలను దగ్గరకు తీసుకుని చెప్పాలి. టైపింగ్, కంప్యూటర్, గేమ్స్ వంటివి నేర్చుకుంటే ఒనగూరే ప్రయోజనాలు తెలియజేయాలి. ఉదయం, సాయంత్రం ఆటల్లో ప్రోత్సహించి మిగతా సమయంలో ఇలాంటికి సూచిస్తే వారు చక్కగా వాటిని నేర్చుకోవటానికి ప్రాధాన్యత ఇస్తారు.అనారోగ్యపోటీ వద్దు : బంధువుల్లోనూ, చుట్టు పక్కల పిల్లల గురించిన ప్రస్తావనలు చెప్పి మీ పిల్లలను లోకువ చేయొద్దు. నీలో ఆ సామర్థ్యం ఉంది. ఏదైనా నేర్చుకోగలవు. ఏదైనా చేయగలరు. చక్కగా రాయగలవు. పాడగలవు. చదవగలవు. ఆటల్లో కూడా సత్తా చూపగలవు అంటూ ప్రోత్సహించాలి. ప్రారంభంలో ఎవ్వరూ నిపుణులు కాలేరు. కానీ ప్రాక్టీస్ చేసేకొద్దీ రాణిస్తారు. ఆ తర్వాత ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసుకుని సత్తాచాటుతారు.అలవాట్లు- ప్రోత్సాహాలు : సెలవులే కదా అని కొంతమంది పిల్లలు ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే సమయానికి లేవరు. అలాంటి సమయంలో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తే ఇబ్బందిపడుతుంటారు. అందుకే వారితోనే ఓ టైంటేబుల్ వేయించి అది పాటించేలా ప్రోత్సహించాలి. అయినా చెప్పిన సమయానికి లేవకపోతే సాయంత్రం సరదాగానే మాట్లాడుతున్న క్రమంలో ఈరోజు కూడా మీ షెడ్యూల్ మిస్సయ్యింది తెలుసా అంటూ మెల్లగా అడగాలి. అవునా అని ఆ తర్వాత కాస్త బెటర్‌మెంట్ అవుతుంది. కాస్త త్వరగా లేస్తే ఇష్టమైన అల్పాహారం ఇస్తాం. అవసరమైతే నీకిష్టమైన చోటుకు బయటకు తీసుకెళ్తామంటూ చిన్నపాటి ప్రోత్సాహాలు కూడా మంచిదే.

విహార యాత్రలు : ఎంత బిజీలో ఉన్నా తమ పిల్లల కోసం కొద్ది సమయం కేటాయించాల్సిందే. వారి కోరిన ప్రదేశాలకు దగ్గర, దూర మైన వాటికి మన బడ్జెట్‌కు లోబడి తీసుకెళ్తే ప్రయత్నం చేస్తే సంతోషప డతారు. అక్కడికి వెళ్లిన తర్వాత అక్కడి చరిత్ర, సంస్కృతి, వారసత్వ సంపద,భౌగోళికఅంశాలు వంటివాటి గురించి తెలియజేయటం, పిల్లా డితోకొంత రాయించటం వంటివి చేస్తే జీవితాంతం గుర్తుండిపోతాయి.ఆత్మవిశ్వాసం : పిల్లలపై తల్లిదండ్రులు ఎక్కువ అంచనాలు పెట్టుకో వటం సహజమే. చదువులో ఫస్ట్ రావాలనీ, ఆటల్లో రాణించాలనీ.. అందరి ముందు పేరు సంపాదించుకోవాలని ఇలా అంచనాలు పెడుతూ ఉంటారు. తల్లిదండ్రులు చేసే ఈ తప్పు పిల్లల భవిష్యత్తును, ఆత్మవిశ్వాసాన్ని పాడుచేస్తుంది. ఇది పిల్లలపై అనారోగ్యకరమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఆందోళన, ఆత్మవిశ్వాసం లేకపోవటం, వైఫల్యం వంటి భయాలు వారి మొదలవుతాయి. దీంతో చదువు మీద సరిగ్గా ధ్యాస పెట్టలేరు. పిల్లల వయస్సు, సామర్థ్యం బట్టి పిల్లలపై తల్లిదండ్రులు అంచనాలు ఉంచుకుంటే మంచిది.టైమ్‌టేబుల్ : పిల్లల చదువు, వ్యక్తిత్వం, ఇతరులతో వ్యవహరించే తీరు వంటి అంశాలపై తల్లిదండ్రులు కేంద్రీకరించాలి. ఏడాది పొడవునా ఓ టైమ్‌టేబుల్ సెట్ చేసినట్లుగానే ఈ సమ్మర్‌లో కూడా ఓ మినీ టైమ్‌టేబుల్ అమలుపర్చండి. ఆటల నుంచి వచ్చిన తర్వాత వాళ్లు ఏమి చేయాలి. చదువుపై ఎప్పుడు ధ్యాస పెట్టాలి. రోజువారీగా ఆటలకు ఎప్పుడు సమయం కేటాయించాలో ఓ ప్లాన్ సిద్ధం చేయండి. ఈ విషయాలు పిల్లలకు చెప్పాలి.ఇంట్లో ప్రశాంత వాతావరణం : ఎన్ని ఒత్తిళ్లు, సవాళ్లు ఉన్నా ఇంట్లో ప్రశాంతవాతావరణాన్ని తల్లిదండ్రులే కల్పించాలి. పిల్లలు బయట నుంచి ఇంట్లోకి రాగానే తల్లిదండ్రులు గొడవ పడటం, టీవీ పెట్టడం వంటి చేయకూడదు. వారి ఇష్టా ఇష్టాలను కూడా తెలుసుకుని మెలగడం ఉత్తమం. ఇంట్లో వారు చదువుకోవటానికి, రాసుకోవటానికి కొంత వెసులుబాటు ఉండే పరిస్థితులు ఉంటే మంచిది. తద్వారా వారు కూడా తమ తల్లిదండ్రుల పరిస్థితులను అర్థంచేసుకుని చదువుకో వటమే, ఇతరత్రా ఏమైనా నేర్చుకునే అంశాలను ప్రాక్టీస్ చేస్తుంటారు.సానుకూల దృక్పథం : చదువులోనూ, ఆటల్లోనూ, ఇతరత్రా నైపుణ్య అంశాల్లో ప్రతిభ కనబర్చినప్పుడు తల్లిదండ్రులు పిల్లలకు చిన్నపాటి బహుమతులు ఇస్తుంటే వారు మరింతగా నేర్చుకోవటానికి, విజ్ఞానం పెంచుకోవటానికి ప్రాధాన్యత ఇస్తుంటారు. పుస్తకాలు, పెన్నులు లేదా వారికి ఇష్టమైన బొమ్మలు, లేదా సినిమాకు తీసుకెళ్లటం, బయటకు తీసుకెళ్లటం వంటివి చేస్తుంటే మరింత ఉత్సాహంగా ఉంటారు. పుట్టినరోజు, లేదంటే ఏదైనా పండుగకు ఓ పుస్తకాన్ని కొని ఇవ్వటం మేలు. పుస్తకపఠనం వల్ల పిల్లల్లో సానుకూలత పెరుగుతుంది. తల్లిదండ్రులు కూడా పుస్తకాలు చదవటం ప్రారంభిస్తుంటే వారు కూడా అనుకరిస్తుంటారు. ఇటీ పాటించండి: స్నేహం, చదువు విషయాల్లో కాస్త స్వేచ్ఛనివ్వాలి. బెదిరించటం, భయపెట్టడం చేయొద్దు. చిన్న విషయాలకు రియాక్ట్ కావొద్దు. ఇతరులతో పోల్చిచూడటం మానేయాలి. అడిగినప్పుడల్లా ఫోన్లు ఇచ్చేయకండి.. దానికో సమయం కేటాయించండి. సృజనాత్మకతను ప్రోత్సహించండి.

## దేశ రక్షణకై నేను సైతం తుపాకీ పడతాను : ఖానాపూర్ ఎమ్మెల్యే




జననినాదం,ఉట్నూర్10: యుద్ధం ఎప్పుడు వచ్చినా దాన్ని ఢీ కొట్టడానికి దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా యువత ముందు వరుసలో ఉండాలని, దేశ రక్షణకై నేను సైతం తుపాకీ పడతానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సంచలన ప్రకటన చేశారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో వేడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర ముఖాలతో వీరోచితంగా పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి ఆయన పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. అనంతరం 2నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ యుద్ధమే వస్తే నేను సైతం తుపాకీ పట్టి రణరంగంలో ఉండి పోరాడుతానని స్పష్టం చేశారు. దేశం కోసం అమరుడైన జవాన్ మురళి నాయక్ త్యాగం వృధా పోదని, మురళి నాయక్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, దేశ రక్షణ కోసం పాటు పడాలన్నారు. యావత్ దేశం, తెలంగాణ రాష్ట్రం భారత సైనిక దళాలకు పూర్తిగా అండగా ఉంటుందని, మురళి నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ జవానులు డాకురే శత్రుఘన్, నరోటె వినాయక్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వెడ్మ ఫౌండేషన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువతి, యువకులు పాల్గొన్నారు.

## మేమెవరి జోలికి వెళ్లం

### మా జోలికి వస్తే మాత్రం వదిలి పెట్టం
### బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పోస్ట్


ముంబై,మే10: పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సైనికులకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. ఎవరి పనులు వాళ్లు చేసుకునే వారిని మేం ఇబ్బందిపెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్ అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితీశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. మీ వెంటే మేమున్నామని సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేశారు. ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# రొట్టె విరిగి నేతిలో పడిందా?



'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో నటిగా దేశానికి పరిచయమైంది శ్రీనిధి శెట్టి. ఆ తర్వాత అవకాశాలు కూడా ఈ కన్నడ కస్తూరిని బాగానే వరించాయి. కానీ శ్రీనిధి మాత్రం వచ్చిన ప్రతి అవకాశాన్నీ అందిపుచ్చుకోలేదు. నచ్చిన సినిమాకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తూ.. ప్లాన్ ప్రకారం ముందుకెళుతున్నది. ఈ క్రమంలోనే చియాన్ విక్రమ్‌తో 'కోబ్రా' సినిమాలో నటించిందీ అందాలభామ. అయితే ఆ సినిమా తనకు చేదు అనుభవాన్నే మిగిల్చింది. అయితే.. రీసెంట్‌గా వచ్చిన 'హిట్ 3'తో మళ్లీ భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నది శ్రీనిధి శెట్టి. ఇదిలావుంటే.. ప్రస్తుతం ఫిల్మ్ సర్కిల్స్‌లో శ్రీనిధి శెట్టికి సంబంధించిన ఓ వార్త బలంగా వినిపిస్తున్న ది. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించనున్న పాన్ ఇండియా సినిమాలో కథానాయికగా శ్రీనిధి శెట్టి ఎంపికైందనేది ఈ వార్త సారాంశం. ఈ కథలో ముగ్గురు కథానాయికలకు చోటున్నదట. అందులో మెయిన్ హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టిని ఎంపిక చేసినట్టు సమాచారం. ఇదే గనుక నిజమైతే ఈ అందాలభామ రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే.

# బామ్మ చేసిన పనికి ఫిదా అయిన పవన్ కళ్యాణ్..





రాజకీయాలలోకి వచ్చాక సినిమాలు తగ్గించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రజల మధ్యనే ఎక్కువ సమయం గడుపుతున్నాడు. అయితే ఇప్పుడు ఏ పని చేసిన కూడా అది క్షణాలలో వైరల్ అవుతుంది. తాజాగా పవన్ కళ్యాణ్ తన క్యాంప్ ఆఫీసుకి 96 ఏళ్ల బామ్మని పిలిపించుకొని ఆమెకి భోజనం పెట్టి చీర, కొంత డబ్బుని బహుకరించారు. 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలు పవన్‌తో కలిసి భోజనం చేయడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కాకినాడ జిల్లాకు చెందిన పేరంటాలు, పవన్ కళ్యాణ్‌తో భోజనం చేయాలని ఎప్పటి నుండో అనుకునేది. ఈ విషయం తాజాగా పవన్ కళ్యాణ్‌కి తెలియగా, ఆయన వెంటనే స్పందించి ఆమెను జనసేన క్యాంపు కార్యాలయానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. క్యాంపు ఆఫీసుకి వచ్చిన పేరంటాలుని ప్రేమగా పలకరించి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఆమెతో కలిసి భోజనం చేశారు. అంతేకాకుండా, ఆ వృద్ధురాలికి లక్ష రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందించి, కొత్త చీరను కూడా బహూకరించారు. ఉప ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి పేరంటాలుని సొంత ఇంటి మనిషిలా చూసుకోవడంతో అందరు అవాక్కయ్యారు. పేరంటాలు ఆనందానికి అయితే అవధులు లేవని చెప్పాలి. ప్రస్తుతం ఈ అపురూప దృశ్యాలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి. కాగా, కాకినాడ జిల్లా, కొత్తపల్లి మండలం, కొత్త ఇసుకపల్లి గ్రామానికి చెందిన పోతుల పేరంటాలు, పవన్ కళ్యాణ్ మరియు జనసేన పార్టీకి వీరాభిమాని.

2024 సార్వత్రిక ఎన్నికలలో పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో ఆయన విజయం కోసం పేరంటాలు తమ గ్రామంలోని వేగులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, పొర్లు దండాలు సమర్పించారు. పవన్ గెలుపొందితే అమ్మవారికి వెండి గరగ చేయించి సమర్పిస్తానని కూడా మొక్కుకున్నారు.

ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ఘనవిజయం సాధించడంతో, తనకు ప్రభుత్వం నుంచి లభిస్తున్న పింఛను డబ్బుల నుంచి ప్రతినెలా రూ.2,500 చొప్పున దాచిపెట్టారు. అలా 2025 మే నెల నాటికి రూ.27,000 కావడంతో , ఆ మొత్తంతో వేగులమ్మ తల్లికి వెండి గరగ చేయించి సోమవారం నాడు భక్తిశ్రద్ధలతో సమర్పించారు.

# త్రిషపై ఘాడమైన ప్రేమని చూపించిన నెటిజన్



హీరోలకు నో ఛాన్స్ అంటోంది. ఇటీవలే మాలీవుడ్ లో అడుగుపెట్టింది. 42 వ పడిలోకి అడుగు పెట్టిన కూడా త్రిష అందం ఏ మాత్రం తగ్గలేదు. ఈ క్రమంలో త్రిష అందాన్ని పొగిడేస్తూ ఓ నెటి జనుడు మనసులో ప్రేమను బయట పెట్టాడు. గతంలో త్రిషకి ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చి ఉంటాయి. కాని ఈ ప్రపోజల్ మాత్రం త్రిష తప్పక అంగీకరించాల్సిందే. అంత

చెన్నై చంద్రం త్రిష టాలీవుడ్ ప్రేక్షకులని సైతం ఎంతగానో అలరించింది. స్టార్ హీరోల సరసన నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. రెండు దశాబ్దాలుగా తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధలను చేస్తున్న ఈ అమ్మడు ఇప్పటికీ టాప్ లీగ్‌లో కొనసాగుతుంది.. తెలుగుతో పాటు తమిళం, మలయాళం సినిమాల్లో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతోంది. ప్రస్తుతం తెలుగులో చిరంజీవి సరసన విశ్వంభర అనే చిత్రం చేస్తుంది. సాధారణంగా సెకండ్ ఇన్నింగ్స్‌లో అవకాశాలు రావడం చాలా అరుదు. కాని త్రిష మాత్రం అద్భుతమైన అవకాశాలు అందుకుంటుంది. ఇప్పుడు కేవలం సీనియర్ హీరోలకు జోడీగా మాత్రమే నటిస్తోంది. యంగ్ గొప్పగా ప్రేమను కురిపించాడు. ముంతాజ్ ప్రేమకు గుర్తుగా తాజ్ మహాల్ ని కట్టారు. కానీ దాన్ని తలదన్నేలా అంతకు మించిన గొప్ప ప్రేమ మందిరం కట్టాలని నాకు ఉంది.ఇప్పటికే నా మనసులో అంతకు మించిన గొప్ప మందిరం అయితే కట్టేసాను. కానీ దాన్ని నేను భౌతికంగా చూపించలేను కాబట్టి తాజ్ మహల్ ని మించిన మరో మందిరం కట్టి చూపిస్తాను. అది ఈ జన్మలో సాధ్యం కాకపోయినా వచ్చే జన్మలోనైనా తప్పక కడతానంటూ మన సులో ప్రేమను వ్యక్తం చేసాడు సదరు నెటిజన్. ఇది కనుక త్రిష చూస్తే మైమరిచిపోవడం ఖాయంగా కనిపిస్తుంది. ఇటీవలే త్రిష నటించిన పొన్నియిన్ సెల్వన్, లియో ,గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలతో మరోసారి హిట్స్ లైనప్‌లోకి చేరింది.





# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల



కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే -టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్ట్స్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ప్లాప్సే. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకంరమైన ప్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.

# భర్తపై ఆరోపణలు.. పిల్లలని ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న స్టార్ హీరో భార్య





ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల విడాకుల వార్తలు ఎక్కువగా వింటున్నాం.మనస్పర్ధల వలన కొందరు విడాకులు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తమిళ స్టార్ హీరో జయం రవి తన భార్యతో విడాకులు తీసుకునేందుకు సిద్ధమయ్యాడు. 18 సంవత్సరాల పాటు వివాహ జీవితాన్ని గడిపిన రవి,ఆర్తి ఇప్పుడు విడాకులు తీసుకునే దశలో ఉన్నారు. వీరి డైవర్స్ కేసు కోర్ట్ లో ఉంది. ఆ జంటకి ఆరవ్, ఆయాన్ అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు. అయితే జయం రవి రీసెంట్‌గా సింగర్ కెన్నీషాతో కలిసి వేడుకలో పాల్గొన్నాడు. వారిద్దరు రిలేషన్‌లో ఉన్నారు కాబట్టే భార్యకి విడాకులు ఇచ్చాడని ముచ్చటించుకుంటున్నారు. దానిని జయం రవి ఖండించారు. ఇక తాజాగా జయం రవి సతీమణి ఆర్తి రవి .. జయం రవి పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఆమె తన సామాజిక మాధ్యమాల్లో ఓ భావోద్వేగ భరితమైన ప్రకటనను పోస్ట్ చేసింది. రవి తనను ఎమోషనల్‌గా, ఫైనాన్షియల్‌గా నిర్లక్ష్యం చేశాడని ఆరోపించారు. గత సంవత్సరం నుండి పూర్తిగా మౌనంగా ఉన్నానని పేర్కొన్న ఆర్తి, ఇది నా బలహీనత కాదు, పిల్లల శాంతి కోసమే అని చెప్పుకొచ్చింది. ప్రతి ఆరోపణ, విమర్శ నేను మౌనంగా భరిస్తూ వచ్చాను. నా పిల్లల జీవితాల్లో తల్లిదండ్రుల మధ్య ఎంచుకోవాల్సిన బాధ్యతను వేయకూడదని అనుకున్నా అని ఆర్తి తన నోట్‌లో వెల్లడించారు. ఇంటి విషయంలో బ్యాంక్ నుంచి కొత్త సమస్య ఉత్పన్నం అయింది. అప్పుడు లెక్కల కంటే ప్రేమకే విలువ ఇచ్చాను.. ప్రేమించాను కాబట్టే ఇప్పుడు నా ఈ పరిస్థితికి కారణం. 10,14 ఏళ్ల వయసు ఉన్న నా పిల్లల భద్రత నాకు కావాలి. నా ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయకపోవడం.. మీటింగ్స్ క్యాన్సిల్ చేయడం.. మెసేజ్ కు రిప్లై ఇవ్వకపోవడం గాయాల్లాంటివే. నేను అన్యాయానికి గురైన మహిళాగ, భార్యగా, పిల్లల శ్రేయస్సే లక్ష్యంగా ఉన్న తల్లిగా మాట్లాడుతున్నాను. ఇప్పటికైన నేను మాట్లాడకపోతే వారికి భవిష్యత్ లేనట్టే అవుతుంది. తండ్రి అంటే టైటిల్ మాత్రమే కాదు, అదొక బాధ్యత. విడాకుల విషయంలో తుది తీర్పు వచ్చే వరకు నా ఇన్ స్టా పేరు ఆర్తి రవి అనే ఉ ంటుంది. నేను ఏడవడం లేదు.. కానీ ఇప్పటికీ నాన్నా అని నిన్ను పిలుస్తున్న పిల్లల కోసం నిలబడ్డాను అంటూ ఆర్తి రవి చాలా ఎమోషనల్‌గా కామెంట్ చేసింది..

## " ఇది ఇప్పటివరకూ ఎప్పుడూ అనుభవించని ఆందోళన " : జాన్వీకపూర్

" నేను ఇప్పటివరకూ ఎప్పుడూ అనుభవించని ఆందోళన " అని హీరోయిన్ జాన్వీకపూర్ అన్నారు. భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో జమ్మూపై దాడులకు సంబంధించిన విజువల్స్ చూసి దిగ్భ్రాంతికి గురైనట్లు ఆమె తెలిపారు. గురువారం పాకిస్థాన్ చేసిన డ్రోన్ దాడులు తనను ఎంతో బాధించాయన్నారు. దీనిపై తన ఇన్‌స్టాలో పోస్టు పెట్టారు. " ఇది నేను ఇప్పటివరకూ ఎప్పుడూ అనుభవించని ఆందోళన. ఇన్ని రోజులు విదేశాల్లో ఇలాంటి దాడులు జరుగుతుంటే శాంతిని పాటించాలని కోరుకున్నాం. కానీ.. ఇప్పుడు అదే పరిస్థితి మనవరకు వచ్చింది. భారత్ ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వదు. దశాబ్దాలుగా ఇలాంటి దాడులు ఎదుర్కొన్న తర్వాత.. ఇప్పుడు తిరిగి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంది. మనది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. మన సాయుధ దళాలు శత్రు దేశంపై వీరోచిత పోరాటం చేస్తున్నాయి. మనల్ని, మన భూమిని, మన సార్వభౌమత్వాన్ని మన సైనికులు రక్షిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనమంతా కూడా ఐక్యంగా ఉంటూ వారికి మద్దతు ఇద్దాం. దాయది దేశం అరాచకత్వాన్ని ఇకపై చూసీచూడనట్లు ఉండేది లేదని.. గట్టిగా బదులిస్తామని వారికి తెలిసొచ్చేలా చేద్దాం. ఈ యుద్ధంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం నన్ను బాధిస్తోం ది. త్వరలోనే దీనికి శాశ్వతంగా ముగింపు పలకాలని ఆశిస్తున్నాను. మన సైనికుల కోసం ప్రార్థిస్తుంటాను " అని జాన్వీ పేర్కొన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.